## 18న రైల్వే మ్యూజియంలోకి ఉచిత ప్రవేశం

కాచిగూడ, ఏప్రిల్ 15: రైల్వే ప్రాచీన వారసత్వాన్ని విద్యార్థులకు, ప్రయాణికులకు తెలియజేయడానికి రైల్వే సంస్థ కృషి చేస్తుందని కాచిగూడ రైల్వేస్టేషన్ డైరెక్టర్ కె.బాలాజీ అన్నారు. మంగళవారం విలేకరులతో డైరెక్టర్ బాలాజీ మాట్లాడుతూ.. ఈనెల 18న నగరంలోని పాఠశాలలు, కళాశాల విద్యార్థులు, రైల్వే ప్రయాణికులు కాచిగూడ రైల్వే స్టేషన్‌లోని ప్రాచీన వారసత్వ మ్యూజియం సందర్శనకు ఉచితంగా ప్రవేశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మ్యూజియంలో 1916 నుంచి రైల్వేలో ఉన్న రైల్వే ఇంజిన్లు, స్టీమ్ ఇంజిన్లు, టైపు రైటర్లు, టెలిఫోన్లు, పాతకాలపు కమ్యూనికేషన్ పరికరాలను నేరుగా సందర్శించి వాటి పనితీరును తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



దాసర్లపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఇందిరమ్మ దేవేందర్

కందుకూరు, ఏప్రిల్ 15. సీఎం రిలీఫ్ ఫండ్ పేద లకు వరం లాంటిదని బీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ ,మాజీ సర్పంచ్ దేవేందర్ తెలిపారు . గిరిజన తండాకు చెందిన నినావత్ కేస్లీకి రూ.58వేలు , రామావత్ రవికి, రూ.15 వేలను సీఎం రిలీఫ్ ఫండ్ ప్రభుత్వం మంజూరు చేయగా చెక్కులను గ్రామంలో బాధితులకు అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, .ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు . కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 'కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత'

వనస్థలిపురం, ఏప్రిల్ 15 ః అన్ని కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ ఫేజ్1 కాలనీ సంక్షేమ సంఘం నాయకులు సోమవారం ఆయనను కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు కీలక పాత్ర పోషించాలన్నారు. ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజా ధనం వృథా కాకుండా ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనంతరం కార్పొరేటర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, ధన్‌రాజ్, నవీన్‌కుమార్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

### ఇళ్ల స్థలాలు కేటాయించాలని

# తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

కందుకూరు, ఏప్రిల్ 15 .ఇళ్ల స్థలాల భూమి కేటాయించాలని లబ్ధిదారులతో పాటు మండల సీఐటీయూ కార్యదర్శి బాల్ రాజ్ తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. 2007వ సంవత్సరంలో కందుకూరు రెవెన్యూ పరిధిలోని 788 సర్వే నెంబర్‌లో 283 మందికి, 2023 లో 107వ సర్వే నంబర్ లో330 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారని, ఇప్పటివరకు స్థలం చూపలేదని ఆందోళనకు దిగారు. పలు మారులు ఆర్డీఓ కార్యాలయం ముందు ఆందోళన చేపడితే 15వ తేదీ స్థలం చూపిస్తానని హామీ ఇచ్చారని బాలరాజు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి లేక పోవడంతో నిరసనకు దిగినట్లు వివరించారు. దీంతో సీఐ ఆందోళన చేస్తున్న వారి వద్దకు వచ్చి తహసీల్దార్ గోపాల్‌తో ఫోన్లో మాట్లాడి త్వరలో స్థలం చూపుతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమిస్తున్నట్లు పేర్కొన్నారు.

కార్యక్రమంలో అంజయ్య, శేఖర్, రాజు, రాములు, అశోక్ , ఇందిరమ్మ , రాజు, అంజమ్మ , సక్కుబాయి, శంకరమ్మ, కవిత, లక్ష్మి, యాదమ్మ, జయమ్మ, అలివేలు, జంగమ్మ, శాంతమ్మ , యాదమ్మ పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు బాల్ రాజ్, లబ్ధిదారులు

## శ్రీరామ్ మరణం చాలా బాధాకరం: ఎమ్మెల్యే



శ్రీరామ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ఆర్కేపురం, ఏప్రిల్ 15: శ్రీరామ్ మరణం చాలా బాధాకరమని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కే పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీకి చెందిన సేతు మాధవ్ పెద్ద కుమారుడు శ్రీరామ్ దంపతులు గత నెలలో అమెరికా నుంచి హైదరాబాద్ కు వచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి కేరళ సందర్శనకు వెళ్లిన శ్రీరామ్ అక్కడ అకస్మాత్తుగా గుండెపోటుతో చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మంగళవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్, నాయకులు గొడుగు శ్రీనివాస్, కొంద్ర శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, మురళీధర్ రెడ్డి, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి , పుష్పలత రెడ్డి , ఊర్మిళ రెడ్డి , జాహెద్, రమేష్ కురమ, వల్లూరి రమేష్ , మహేష్, దయాకర్ రెడ్డి ,కాలనీ వాసులు ఉన్నారు.

## చలివేంద్రాల ఏర్పాటు చేయడం అభినందనీయం: కొప్పుల

మన్సూరాబాద్, ఏప్రిల్ 15: మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు ముందుకు రావాలని డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కోరారు. డివిజన్లోని సహారా స్టేట్స్ కాలనీ మెయింటెనెన్స్ కమిటీ, సహారా సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో వివేకానంద చౌరస్తాలో మంగళవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రధాన కూడళ్ళు, బస్టాప్ లలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సయ్యద్ జానీ, కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, కాలనీవాసులు వెంకటాద్రి, కరణం శ్రీకాంత్, శీనయ్య, ప్రసాదరావు, శేఖరయ్య, విశ్వనాథం, ప్రకాష్, అనంతరెడ్డి, రాఘవేందర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



వివేకానంద చౌరస్తాలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

## సీనియర్ సిటిజన్స్ సేవలను వినియోగించుకోవాలి

### కొప్పుల విఠల్ రెడ్డి




సమావేశానికి హాజరైన కొప్పుల విఠల్ రెడ్డిని సన్మానిస్తున్న ఆదర్శ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

మన్సూరాబాద్, ఏప్రిల్ 15: సమాజ అభివృద్ధిలో సీనియర్ సిటిజన్స్ పాత్ర ఎంతో కీలకమైందని మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధి ప్రగతి నగర్ కాలనీలోని ఆదర్శ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విఠల్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం కోసం ఆదర్శ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ సంస్థలు, వివిధ రంగాల్లో పనిచేసి పదవీ విరమణ చేసిన సీనియర్ సిటిజన్స్ సేవలను ప్రభుత్వాలు వినియోగించుకోవాలన్నారు. ఆదర్శ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన భవనంలో మౌలిక సదుపాయాలకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యానారాయణ, సభ్యులు సోమిరెడ్డి, అమృత రెడ్డి, నాయకులు టంగుటూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి లో ప్రెషర్ సమస్యను పరిష్కరించండి

మన్సూరాబాద్, ఏప్రిల్ 15: మన్సూరాబాద్ డివిజన్ పరిధి శ్రీరామ్ నగర్ కాలనీలో నెలకొన్న తాగునీటి లో ప్రెషర్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జలమండలి అధికారులకు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొప్పుల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిరోజు సాయంత్రం విడుదల చేసే తాగునీరు లో ప్రెషర్ తో రావడంతో కొన్ని రోజులుగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఇప్పటికే కాలనీలోన భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లు నిరుపయోగంగా మారాయన్నారు. బోర్లు ఎండిపోవడం, అరకొరగా తాగునీరు రావడం వలన శ్రీరామ్ నగర్ కాలనీవాసులు ఎదుర్కొంటున్నతాగునీటి ఎద్దడి తీవ్రతను గుర్తించి, సమస్యనుపరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, కొండవీటి మోహన్ రెడ్డి, యుగంధర్, ఆచారి, బాల మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి పలు ప్రాంతాలు జలమయం

సైదాబాద్, ఏప్రిల్ 15: అకాల వర్షం ఒక్కసారిగా పడటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మంగళవారం మధ్యాహ్నం సుమారు అరగంట పాటు కురుసిన వర్షానికి మలక్‌పేట, యాకుత్ పుర నియోజకవర్గాల్లో పలు డివిజన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. రోడ్లపై, లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వరద నీటిని జీహెచ్ఎంసీ సిబ్బంది రంగంలోకి దిగి తొలగించారు. అక్బర్ బాగ్ అక్షయ టిఫిన్ సెంటర్ వద్ద, శంకేశ్వర బజార్, ఖాజాబాగ్, సింగరేణి కాలనీ తదితర ప్రాంతాల్లో రోడ్లపై నీళ్లు నిలవడంతో వాహనదారులకు కొంత సేపు ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది రంగంలోకి దిగి వరద నీటిని తొలగించడంతో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.



సింగరేణి కాలనీలో రోడ్లపై నిలిచిన వరదనీరు

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఆర్కేపురం, ఏప్రిల్ 15 : ఉచిత వైద్య శిబిరాలను కాలనీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని వేంకటేశ్వరా కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు గండు ధనం రెడ్డి కోరారు. మంగళవారం కాలనీలోని రోడ్డు నెంబర్ 3లో గల కమ్యూనిటీ హాల్ లో ఓజోన్ ఆస్పత్రి, విన్ విషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా వైద్యుల పర్యవేక్షణలో కంటి పరీక్షలు, బీపీ, మధుమేహ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికితగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ శిబిరంలో డాక్టర్లు అరుణ, భవాని , సంజనలతో పాటు అంజలి, అనిల్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కనక రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సందీప్, జాయింట్ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి, కిరణ్ యాదవ్, నరేష్, మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

కందుకూరు , ఏప్రిల్ 15 .గుర్తు తెలియని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కందుకూరు పోలీసులు తెలిపారు. కందుకూరు గేటు నుంచి హైదరాబాదు వెళ్లే రహదారి ఎడమ వైపున కొత్తగూడ గ్రామపంచాయతీ పరిధిలో గల బాలాజీ వెంచర్ వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నట్టు పంచాయతీ కార్యదర్శి రాథోడ్ ఉమాదేవి ఇచ్చిన ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు వెళ్లి చూడగా, 40 నుండి 45 సంవత్సరాల వయసుగల వ్యక్తి శరీరానికి నూనె అంటి ఉన్నట్లు ఎస్సై సైదులు తెలిపారు 5.6 అడుగుల ఎత్తు ఉండి, నలుపు రంగు కోల ముఖం ఎటువంటి దుస్తులు లేకుండా విగత జీవుడై పడి ఉన్నట్లు తెలిపారు . మృతుడి ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని, స్థానికుల సమాచారం మేరకు మండల కేంద్రంలో జులాయిగా తిరుగుతుండేవాడని, ఎండకు వడదెబ్బ తగిలి చనిపోయి ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. సమాచారం కొరకు 87126626 పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించిన్నట్లు తెలిపారు.

## విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధం

### విలువైన వస్తువులు అగ్నికి ఆహుతి



అగ్ని ప్రమాదానికి ఇంట్లో కాలి పోయిన వస్తువులు

సైదాబాద్, ఏప్రిల్ 15: సైదాబాద్ సింగరేణి కాలనీలో గుడిసెలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మంటలు అంటుకోవడంతో గుడిసె అగ్నికి ఆహుతి అయింది. సింగరేణి గుడిసెల్లో ఇస్లావత్ రమేశ్, మంజుల దంపతులు నివసిస్తున్నారు. రమేశ్ ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం ఉదయం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో గుడిసెలో మంటలు అంటుకున్నాయి. దీంతో ఇంట్లో బీరువాలో పెట్టిన నాలుగు తులాల బంగారు ఆభరణాలు, 70 వేల నగదు, ఫ్రిడ్జ్ , టీవీ తదితర ఎలక్ట్రానిక్స్ వస్తువులు దగ్ధమయ్యాయి. మంటల వ్యాప్తిని గమనించిన స్థానిక గుడిసె వాసులు తక్షణమే మంటలు అర్పివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

# శేఖర్ రెడ్డికి 'సేఫ్ నైబర్ హుడ్' అవార్డు

సైదాబాద్, ఏప్రిల్ 15: హైదరాబాద్ సిటీ పోలీస్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం 'స్త్రీ సమ్మిట్- 2025' లో 'సేఫ్ నైబర్ హుడ్' అవార్డును సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలోని కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. శేఖర్ రెడ్డికి నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అందజేశారు. మంగళవారం తాజ్ దక్కన్ లో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ పోలీస్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన స్త్రీ సమ్మిట్ -2025లో సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలో ఉత్తమ సేవలకు గుర్తింపు గాను అవార్డును అందజేశారు. ఇన్‌స్పెక్టర్ జి. శేఖర్ రెడ్డి మహిళలు, పిల్లలు భద్రతతో పాటు అర్బన్ ఎన్విరాన్మెంట్, సైబర్ సెక్యూరిటీ, ట్రాఫిక్ మేనేజ్మెంట్, ఎమర్జెన్సీ ప్రీపెర్డ్ నెస్ అంశాల్లో విశిష్ట సేవలు అందించినందుకు గాను అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సేఫ్ నైబర్ హుడ్ అవార్డు ను అందుకోవడం సంతోషంగా ఉందని, అదేవిధంగా మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. శేఖర్ రెడ్డి అవార్డు అందుకోవడం పట్ల అధికారులు, సహచర ఉద్యోగులు పలువురు ఆయన్ని అభినందించారు.




కంచన్ బాగ్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ రెడ్డికి సేఫ్ నైబర్ హుడ్ అవార్డును అందజేస్తున్న పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

## రజతోత్సవాన్ని జయప్రదం చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ

మేడ్చల్, ఏప్రిల్ 15: ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో బీఆర్‌టీయూ నాయకులు, కార్మికులు తరలి వచ్చి, జయప్రదం చేయాలని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ పిలుపునిచ్చారు. మేడ్చల్ పట్టణంలోని బీఆర్‌టీయూ కార్యాలయం లో మంగళవారం జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో కుంటుపడుతుందని అన్నారు. రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో తరలివచ్చి, బీఆర్ఎస్ సత్తా చూడాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, రాణి ఇంజన్ వాల్వ్స్, మయూరి ప్రధాన కార్యదర్శులు నర్సింహ చారి, సంతోశ్ కుమార్ , శీలా ఫోమ్స్ కంపెనీ కార్మిక సంఘం సభ్యుడు ప్రభాకర్, నాయకులు రాజ్ కుమార్,యాదగిరి, గోపాల్, వెంకట్రావు, సుదర్శన్, శేఖర్, సురేశ్, శ్రీను, సుధాకర్, రాజేశ్, చారి పాల్గొన్నారు.

## కృత్రిమ కాలు అమర్చి..మనోధైర్యం కల్పించి

జవహర్‌నగర్, ఏప్రిల్ 15: పుట్టకతోనే ఆమెకు ఒక కాలు చిన్నగా ఉండటంతో ఏ పనిచేయాలన్న అవస్థలు పడుతూ ఉండేది. కాలుతో ఇబ్బందులు పడుతూనే ఈవెంట్ లలో డ్యాన్సర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. ఆమెనే విశాఖపట్నానికి చెందిన నాగమణి... చిన్నతనం నుంచే ఒక కాలు చిన్నగా ఉండటంతో ఏనాడు చింతించలేదు. వివాహం జరిగి ఇద్దరు పిల్లలు పుట్టాక భర్త అకాల మరణం చెందాడు. కుటుంబపోషణంతా నాగమణిపై పడింది. దీంతో హైదరాబాద్‌లో ఈవెంట్‌లు వచ్చినప్పుడు ఎల్‌బీనగర్‌లో ఓ హాస్టల్‌లో ఉంటూ డ్యాన్సర్‌గా చేస్తూ వచ్చిన డబ్బులతో కుటుంబాన్ని వెళ్ళదీస్తుంది. జవహర్‌నగర్‌కు చెందిన రాష్ట్ర వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు మెరుగు శివకృష్ణ దృష్టికి నాగమణి కాలు విషయమై చర్చించింది. వెంటనే స్పందించిన శివకృష్ణ రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్ళి కింగ్ కోఠిలోని భగవాన్ మహవీర్ సేవా సంస్థ సహకారంతో నాగమణికి కృత్రి మ కాలు అమర్చారు. కాలు అమర్చడంతో నాకు పునర్జమ్మ కల్పించినట్టు అయిందని... తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితికి, భగవాన్ మహవీర్ సేవా సంస్థకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. కాలు అమర్చడంతో డ్యాన్సర్‌గా మరింత రాణిస్తానని నాగమణి పేర్కొంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్‌కుమార్, నాగరాజు, మహవీర్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



నాగమణికి కృత్రిమ కాలు అమర్చిన భగవాన్ మహవీర్ సేవాసంస్థ

## దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తుల అరెస్టు

### మీర్‌పేట్ సీఐ నాగరాజు

బడంగ్‌పేట్, ఏప్రిల్ 15: దొంగతనాలకు పాల్పడుతున్న కరడు కట్టిన నేరస్తులను అరెస్టు చేయడం జరిగిందని మీర్‌పేట్ సీఐ నాగరాజు తెలిపారు. జైపూర్ కాలనీ నాగోల్ కు చెందిన కుమార్ అలియాస్ టింకు, సతీష్, రాజు (35) వృత్తి కారు డ్రైవర్. ఖదీర్ బాగ్, అంబర్ పేటకు చెందిన మహమ్మద్ అఫ్రోజ్ ఖాన్(26) వృత్తి వెల్డింగ్ వర్కర్. మీర్ పేట్ పోలీసు లు మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తున్న సందర్భంగా వారిని పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. వారి నుంచి 170 గ్రాముల బంగారం, 250 గ్రాముల వెండి, బైక్, ఓ ఇనుప రాడు, తదితరులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటి విలువ రూ. 17.5 లక్షలు ఉంటుందని తెలిపారు. మొదటి దొంగ పై 80 కేసులు, రెండవ దొంగ పై 52 కేసులు ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్, సిద్దిపేట్, సంగారెడ్డి, అదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలతోపాటు నగరంలోని మీర్ పేట్, ఆదిభట్ల, హయత్ నగర్, మేడిపల్లి, చర్ల పల్లి, కీసర, ఘట్కేసర్, భువనగిరి, బాసర, ఆర్మూరు, కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ ఇంటి దొంగతనాలు చేశారని ఆయన తెలిపారు. 19 ఇంటి దొంగతనాలు, నాలుగు ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు తెలిపారు. రాత్రి సమయాలలో తాళాలు వేసిన ఇళ్లను ఎంచుకొని దొంగతనాలకు పాల్పడతారని తెలిపారు.

ఇంటి ప్రధాన డోర్లు పగలగొట్టి, ఇంట్లో ఉన్న బీరువా తాళం పగలగొట్టి బంగారం, వెండి ఆభరణాలు, ద్విచక్ర వాహనాలను ఎత్తుకెళ్తారని తెలిపారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ నాగరాజు తెలిపారు.

## పట్టుబడిన వాహనాల పత్రాలను చూపి తీసుకెళ్లండి: సీఐ



సీఐ డి. వెంకటేశ్వర్లు

మన్సూరాబాద్, ఏప్రిల్ 15: ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కేసులలో పట్టుబడిన వాహనాల పత్రాలను చూపి యజమానులు వాటిని తీసుకెళ్లాలని ఓ ప్రకటనలో ఎల్బీనగర్ ట్రాఫిక్ సీఐ డి. వెంకటేశ్వర్లు కోరారు. ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీసులు వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీలు, డ్రంకన్ డ్రైవ్ సందర్భంగా 50 వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారన్నారు. ట్రాఫిక్ పోలీసుల ఆధీనంలో ఉన్న వాహనాల చలానాల జరిమానాలను చెల్లించాలని యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు 50 వాహనాలకు చెందిన యజమానులు తమ వాహనాలను తీసుకెళ్లేందుకు ముందుకు రాలేదన్నారు. సదరు వాహనాల యజమానులు వెంటనే పెండింగ్ చలానాలను చెల్లించి వాటికి సంబంధించిన పత్రాలను చూపి.. తమ వాహనాలను తీసుకెళ్లాలన్నారు. లేనిపక్షంలో చట్ట ప్రకారం నిబంధనలను అనుసరించి వాహనాలను వేలం వేయడం జరుగుతుందని తెలిపారు. సరైన సమాచారం కోసం సెల్ నెంబర్. 8712662773 లో సంప్రదించాలని కోరారు.

## బీసీఏ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ మెయిన్, బ్యాక్ లాగ్, మొదటి సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షలను వచ్చే నెల 1వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

## పీజీ కోర్సుల వన్ టైం చాన్స్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల వన్ టైం ఛాన్స్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని పీజీ కోర్సుల అన్ని సెమిస్టర్ల వన్ టైం ఛాన్స్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 22వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

## బీఈ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ బీఈ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (సీబీసీఎస్) ఏఐసీటీఈ కోర్సులు, బీఈ (నాన్ సీబీసీఎస్) కోర్సుల సెమిస్టర్ మెయిన్, బ్యాక్ లాగ్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.